సాక్షి

# మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

**మేడ్చల్‌రూరల్:** ప్రస్తుత యుగంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, శాస్త్ర సాంకేతిక రంగంలో సైతం రాణించాలని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. సోమవారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి మైసమ్మగూడలోని మల్లారెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో ఫ్యూచర్ శాస్త్ర – 2కే25 పేరిట జాతీయ స్థాయి టెక్నికల్ సింపోజియం నిర్వహించగా.. ఆయన ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థినులు సాంకేతికతను అందిపుచ్చుకుని నూతన ఆవిష్కరణల దిశగా అడుగులు వేయాలన్నారు. అనంతరం డీబీఎస్ టెక్నాలజీ ఆఫ్ ఇండియా సంస్థ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ శాంతమోన భరద్వాజ్ మాట్లాడుతూ.. భవిష్యత్తును రూపొందించడంలో అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాల పాత్ర ముఖ్యమైందన్నారు. టెక్ పరిశ్రమలో మహిళల సాధికారత ప్రాముఖ్యతను వివరించి యువ ఇంజినీర్లు ధైర్యంగా, నమ్మకంతో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులు తమ ప్రతిభను వెలికితీసి ప్రదర్శించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. అనంతరం ఉత్తమ విద్యార్థులకు ప్రిన్సిపాల్ మాధవీలత నగదు బహుమతులు ప్రదానం చేశారు.



అవార్డు అందజేస్తున్న మల్లారెడ్డి

04/03/2025 | Hyderabad(Medchal) | Page : 11
Source : https://epaper.sakshi.com/

నమస్తే తెలంగాణ

# మహిళలు ఆవిష్కరణకర్తలుగా మారాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

మేడ్చల్, మార్చి 1:మహిళలు ఆవిష్కరణ కర్తలుగా ఎదగాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని మల్లారెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం ఫ్యూచర్ శాస్త్ర 2కే 25 పేరుతో జాతీయ స్థాయి సాంకేతిక సింపోజియం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత యుగంలో మహిళలు అన్ని రంగాల్లో తమదైన ముద్ర వేస్తున్నారని అన్నారు.శాస్త్రసాంకేతిక రంగంలో కూడా పురుషులతో సమానంగా దూసుకెళ్తున్నారన్నారు. ఇదే బాటలో నూతన ఆవిష్కరణ దిశగా మహిళలు అడుగులు వేయాలన్నారు. డిగ్రీ దశలోనే విద్యార్థినులు సృజనాత్మక ఆలోచనలతో నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలన్నారు. సాంకేతిక ప్రదర్శనల్లో పాల్గొనడం ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని సుసంపన్నం చేసుకోవచ్చున్నారు. విద్యార్థుల ప్రదర్శనలు తిలకించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాధవీలత, అధ్యాపకులు, వివిధ కళాశాలల విద్యార్థినులు పాల్గొన్నారు.

02/03/2025 | Medchal | Page : 3
Source : https://epaper.ntnews.com/



# మహిళలు పారిశ్రామికవేత్తలుగా మారాలి

**దీక్షిత,మేడ్చల్:** ప్రస్తుత యుగంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, శాస్త్ర సాంకేతిక రంగంలో సైతం రాణించాలని మంచి పారిశ్రామికవేత్తలుగా మారాలని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి మైసమ్మగూడలోని మల్లారెడ్డి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్యూచర్ శాస్త్ర 2 కే 25 పేరిట జాతీయ స్థాయి టెక్నికల్ సింపోజియం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థిణుల స్టాల్స్ సందర్శించి ప్రదర్శనలను తిలకించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థిణులు సాంకేతికతను అందిపుచ్చుకుని నూతన ఆవిష్కరణల దిశగా అడుగులు వేయాలన్నారు. అనంతరం డీబీఎస్ టెక్నాలజీ ఆఫ్ ఇండియా సంస్థ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ శాంతమోన భరద్వాజ్ మాట్లాడుతూ భవిష్యత్తును రూపొందించడంలో అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాల పాత్ర ముఖ్యమైందన్నారు. టెక్ పరిశ్రమలో మహిళల సాధికారత యొక్క ప్రాముఖ్యతను వివరించి యువ ఇంజనీర్లు ధైర్యంగా, నమ్మకంతో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులు తమ ప్రతిభను వెలికితీసి ప్రదర్శించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. అనంతరం ఉత్తమ విద్యార్థులకు ప్రిన్సిపాల్ మాదవిలత నగదు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థిణులు పాల్గొన్నారు.



ABN ఆంధ్రజ్యోతి

# విద్యార్థులు కష్టపడి చదవాలి

మేడ్చల్ ప్రతినిధి, మార్చి 3(ఆంధ్రజ్యోతి) సాంకేతిక రంగంలో రాణిం చాలనుకుంటున్న బీటెక్ విద్యార్థులు కష్టపడి  చదవాలని మల్లారెడ్డి విద్యా సంస్థల ఫౌండర్ చైర్మన్, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. సోమవారం గుండ్లపోచంపల్లి మైసమ్మగూడలోని మల్లారెడ్డి ఇంజినీరింగ్ కాలేజ్ ఫర్ ఉమెన్స్‌లో ఫ్యూచర్ సాస్త్ర- 2కే25 కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా సంకేతిక రంగం అభివృద్ధి, అప్‌డేట్‌లపై పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులు సాంకేతిక రంగంలో ఎప్పటికప్పుడు అప్‌డేట్ కావాలన్నారు. కార్యక్రమంలో డీబీఎస్ టెక్నాలజీ వైస్‌ప్రెసిడెంట్ శాంతమోన భరత్‌వాజ్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మాధవీలత, తదితరులు పాల్గొన్నారు.

04/03/2025 | Medchal district(Medchal) | Page : 8
Source : https://epaper.andhrajyothy.com